# ప్రణవ స్వరూపం



హిమబిందు

**నమన,**

**మనన,**

**భజన.**

**ప్రణవ స్వరూపం.......**

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం**

**ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే.**

**ఓం గణపతయే నమః:---    " తదేవార్థ మాత్ర నిర్భాసం స్వరూప శూన్యమివ సమాధి":--**

ఆ వస్తువే అర్థముగా మాత్రము వెలుగుచు తన రూపములేని స్థితి గోచరిన్చినచో సమాధి అనబడును, ధ్యానింపబడు చున్న వస్తువు యొక్క పేరు, ప్రవర్తనము, ఆకారము ,ఆ వస్తువు కన్నా వేరైనివి. అవి మాయం అయి వస్తువు యొక్క స్మరణమునందు తేలుట సమాధి, అపుడు మిగులునట్టిది **"పరబ్రహ్మము"**

అను **వెలుగు** మాత్రమే.

మన స్వామిజీ లాంటి వారి వద్ద కలుగు అలౌకిక, నిర్వచింపలేని ప్రతిఒక్కరు పొందే స్థితినే పైన నిర్వచిన్చబడ్డ పరబ్రహ్మ ప్రకాశం. ఆయన ప్రవచన, బోధనలు, భజనల ద్వారా కలిగే వెలుగు, ఆ వెలుగును అందించే

మంత్ర ముగ్ధులను చేయు వారి భజనలు విన్నపుడు కలిగే ఆనంద స్థితిని, అందులో గోచరమయే విచారణ, విషయ వివరణలు, ఇందులో స్వామిజీ వారి కృప అశీర్వాదములతో ఓ మేరకు వివరింపబడ్డాయి. ఇక వారి వారి అనుగ్రహముల లబ్ది ద్వారా ఆ ఆనంద పరాకాష్ట భోగ ఫలము ప్రాప్తించును.

మానవుడు,తమ దైనందిన జీవితములో ఆ భగవంతుని ఇహ,పర లోకాలకు సంభందించిన విషయాలు ఏన్నో కోరుతున్నారు.వీటికి సంబందించిన విషయాలలో దైవీక శక్తుల తత్వాన్ని తెలుసుకొన్న తార్కాణాలు చూసి ప్రార్ధనలు చేసి అటు భగవంతుని పొంది, ఇటు మానవునికి తాత్విక దైవిక తృప్తి,సాధన ఫలించిన అనుభూతి కలుగుతాయి. అనువృత్తి తో మన బుద్ధి సదా ఆ భగవంతుడి యందే ఉంచి, వేద వాక్కులయందు విశ్వాసంతో ఉపాసన గావించిన ఆ ఫలితాలు అమోఘం. ఆ విధముగా చూసిన కనపడు ఉదాహరణలు అనేకము ఉన్నాయి. ఇందులో ప్రత్యక్షముగా కనిపించే మన గురువులయిన శ్రీ శ్రీ శ్రీ గణపతి సతచిత్ ఆనంద స్వామిజీ వారి మాతృదేవత జయ లక్ష్మిమాత. ఆవిడ అత్యంత విశ్వాసంతో, అతి ప్రేమతో అతి చిన్న నాట నే గణపతి తన పుత్రుడు అనే భావాన తో చేసిన అతి మధుర గణపతి యజ్ఞము (క్రమము తప్పని శ్రద్ద తో, ప్రేమతో, ఉల్లాసంగా చేసే ఉపాసన) వలన ఆవిడకి లభించిన ముద్దు బిడ్డ ఈనాడు వేనోళ్ల పొగడబడి ఆరాదించ బడే, దైవీ మార్గములు (జ్ఞాన,భక్తి,యోగా,కర్మ,రాజ,భజన ,తదితర )అందిస్తున్న శ్రీ శ్రీ గణపతి సతచిత్ ఆనంద స్వామిజీ. నమ్మగలమా?,నమ్మితీరాలి.మరి. అందుకే నేను ఏనాటి ఉదాహరణ నో ఇవ్వడం లేదు, ఇప్పుడు కావాలని ఉంటె నేరుగా మీరు వెళ్లి చూడగలిగే స్వామినే చూపుతున్నాను.

**సత్సంకల్పంతో,దృఢమైన విశ్వాసంతో,క్రమశిక్షణ తో చేసే ఏ కార్యమైనా సిద్ధిస్తుందని,**

***"ANY THING IS POSSIBLE" IS THE UNIVERSAL TRUTH*** -- ని ఆస్వాదిద్దామా మరి.

గురువు అనేక మార్గముల ద్వారా భగవంతుడి ని చూపించువాడు అనే ఓ పంథాలో ఆలోచించ్నగా ఇక్కడ భజనలయందు ఆ ఆనంద తత్వమయిన భగవంతుని అనుభవింప చేయుంచు విదానముగా మనము గుర్తిన్చగలుగుతున్నాము. భగవంతుడు అనగా **" ఓ ఆనంద అనుభవ దివ్య ప్రకాశము."** అందరికి అనుభవ సాద్యుడు. వినువాడు,వినబడునది, వినుట,తదితర సామగ్రి , ఇవన్నియును మంచుగడ్డలు లా కరిగిపోయి ఒక గిన్నెలో నీళ్ళులా --ఆనందంగా అయిపోయినది. ఏ శాస్త్రములోకి వెళ్ళినా ఆనందము అనుభవిన్చినవారు చెప్పే సత్యం ఇదే, సదా ఈ సత్యానుభవమును మనకు అందించే ఈ భజనలు ద్వారా స్వామిజీ వారే నాదము తన ఊపిరిగా, మతముగా, తానుగా,తన భాష గా, పథ, పద, పీఠ పాదముగా ప్రకటించుకొన్నారు.

**ఇక వారి నామ పరిశీలన చేస్తే గోచరమవు తత్త్వమే ఈ పుస్తక,మస్తక అలంకరణ. .**

స్వామిజీ వారి అతి మధురమయిన అనేక భజనల్లో అందరు దేవతా ఆరాధనా ఉపాసన చూడగలుగుతాము. అణువణువునా అంతర్చైతన్యం నింపుకొన్న విశ్వరూపకునిగా ఆయనే అయి కూర్పు నేర్పులో నామములో గణపతి

గా మన కోసం పాడుతున్న భజనలు ఆ తల్లి సీమలో పుట్టి, వారి తపో ఊపిరి ద్వారా బయట పడుతున్న స్వరాల దీపికలయి, శాంతి, సౌఖ్య ,సౌభాగ్యాలను అందిస్తున్నాయి.ఓ సంగీత పుస్తములో వ్రాసినట్లుగా కచేరి చేసేవారిలోను, వినేవారిలోను ముక్యముగా విశ్వాసము, భక్తి, ప్రధానము. వాటి విలువలు లోతులు తెలిసి విన్నా, తెలియక విన్నా, అవి వాటి పని అవి చేసుకుని పోతుంటాయి మన ప్రమేయము లేకుండానే. అడవిలో ఘర్షణ వల్ల ఏర్పడ్డ కారు చిచ్చు అడవి అంతా తగలబెట్టినట్లు ప్రపంచ శాంతి కోసము పగలనక రేయనక తన విశ్రాంతి శ్రమలను లెక్కచేయక చేస్తున్న తీవ్ర కృషి తప్పకుండా అక్రమాలను నశింపచేసి ఆశించిన ఫలితాలనే ఇస్తుంది అనడములో సందేహము లేదు. దానికి సాక్ష్యముగానే స్వామిజీ వారి శతశ్లోకి పారాయణ, హనుమత్ మంత్ర ఉపాసన తదితర అనేకం దిగ్విజయముగా సాగుతున్నాయి విశ్వమంతటా.

మన వైదీక సంస్కృతి లో షణ్మతాలు ఉన్నాయి. గాణాపత్యము,శైవము,వైష్ణవము,సౌరము,శాక్తేయము,స్కాందేయము,మొదలుగునవి. ఒకే పరబ్రహ్మము సృష్టి స్థితి లయలు చేసేటపుడు, అనేక శక్తులు ప్రకటించినప్పుడు వివిధరూపాలలో ఆవిర్భవిస్తుంటాడు, జగన్నిర్వహణకోసము. అలాగా విభిన్న శక్తుల వ్యక్తీకరణమే వివిధరూపాలను పొందుట. ఆ ప్రతి రూపాలే ఆయన శక్తులు, ఆయన సంకేతాలు ఆయన నామాలు,***"ఏకం సథ్ విప్రా బహుదా:వదంతి:"***- వేదం మాట.

ఒకే పరతత్త్వము విభిన్న రూపాలతో ప్రకటమవుతోంది. అలా ఆ పరతత్త్వమును మనము ఆరు రూపాలుగా అర్చిస్తున్నాము. కనుక షణ్మతాలు వైదీక మతాలుగా చెప్పబడుతున్నాయి. కొన్ని ప్రాంతములలో గణపతిని ప్రధానంగా, మరికొన్ని ప్రాంతములలో సూర్యనే ప్రధానముగా , విష్ణువు నే ప్రధానముగా కొన్నిప్రాంతములలో,

శక్తిని కొన్ని చోట్ల, సుబ్రహ్మణ్యస్వామిని కొన్ని ప్రాంతములలో ఆరాదిన్చడము జరుగుతున్నది.

**ప్రణవస్వరూపం**--- దాదాపు ప్రతి కచేరి లోను స్వామివారి అతి ప్రసిద్ధి చెందిన సిద్ధి, బుద్ధి, వర, అభయ, రిద్ధి, శక్తి, బాల, తరుణ, భక్త, విఘ్నవినాయక, ధ్వజ, ఉచ్చిష్ట, క్షిప్ర,, మహా, విజయ, ఆఖువాహన, హేరంభ, లక్ష్మీ, ప్రసన్న, వీర, ఊర్ధ్వ, నటన గణపతి ని సృష్టి ఆది నుండి వారి లీల విశేష మహిమలను అతి సూక్ష్మముగా స్తుతి చేయడం వారి అవిభిన్న,అద్వైత తత్త్వ స్మరణ, వందనము చేయుట గమనిస్తూనే ఉన్నాము. లోతులోకి వెడితే ----

పరబ్రహ్మ స్వరూపమే గణపతి, వేద వేద్యమయిన తత్వమే గణపతి,ఏ పూజ,శుభకర్మ సలిపినా ప్రథమముగా గణపతినే తలన్చుకొంటాము. ఓం కార స్వరూపుడయిన స్వామీ,నిరాకర స్వరూపుడయిన ఆ పరబ్రహ్మ ఓ రూపు ధరిస్తున్నాడు అంటే భక్తులను అనుగ్రహించుట కొరకే. అందుకే **"ఉపాసకానం హితార్థయ బ్రహ్మణో**

**రూపకల్పనా "** అని అన్నారు, ఆ రూపం ఎలాంటిది అంటే తన తత్వ భహిర్గత, మరియు ఏ విధముగా అనుగ్రహించాబోతున్నాడో ఆ కార్య,స్థితి అనుకూలముగా ధరిస్తాడు. అందుకే **శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**

**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే.**

సర్వ విఘ్నాలు తొలగించే గణపతినే ద్యానించాము, ప్రసన్న వదనం అని అన్నాము, ప్రసన్న వదనం అనగా నిఘంటువు అర్ధము -ఏనుగు ముఖముతో ప్రకాశించువాడు అని. **ప్రణ మామి గిరిజా శివనంద నందనం** -- వాకర్ధముల ఫలము,ఆనంద దాయకుడు ఆ స్వామీ తత్త్వ,లీల మహిమ ముందు ముందు.... సృష్టికి పూర్వం మొదట సృష్టి రచనకి పరబ్రహ్మ సంకల్పము నుండి,బ్రహ్మ ఆవిర్భావము జరిగినది, సృష్టి నిర్వహణలో విఘ్నాలు రావడముతో తనకు కూడా మూలకారణ మయిన ఆ పరమాత్మను ధ్యానంచేయగా ఆ పరమాత్మను తెలియచేసే నాదము --- ఓం కారము, ఆ ఓంకారము తో ఆ పరమాత్మను తలుస్తూ ధ్యానము చేయగా, ఓంకార వాచ్యమయిన పరమాత్మ ఓ రూపు ధరించి బ్రహ్మకు సాక్షత్కరించ్చాడు.ఆ ఓంకారము -రూపుదాల్చి ---- ఏనుగు ముఖముతో ప్రకాశిస్తూ ఎర్రని కాంతులతో ఉన్నదట. ఆ ప్రధమ ప్రణవ నాదము తాను అని మన స్వామీ వారు అంటున్నపుడు ప్రత్యక్ష పరబ్రహ్మ స్వరూప గణపతి కాక మరిఎవరు. ఇంకా మనకు సందేహాలు ఎందుకు కదా?

**అంతరాయ తిమిరోపశాంతయే, శాన్తపావన మచింత్య వైభవం/**

**తమ నరం వపుషి కుంజరం ముఖే మానమ హి కి మపి తున్దిలం మహ**:

ఒకానొక బలుపైన తేజం,అది శాంతమై పావనమై,ఆలోచన కందని వైభావముతో ప్రకాశిస్తోంది. విఘ్నాలనే చీకటి ఉపసమిమ్పచేసే తేజమిది.ఆ తేజము గజముఖముతో,నరశరీరముతో దీపిస్తోంది.

ఆ రూపం - మంత్రోపదేశం -వక్రతుండ మంత్రం.

సమయము --- మాఘ కృష్ణ చతుర్ధి,బహుళ పక్షములో వచ్చే చవితి,ఆ రోజునుండి ప్రతినెలా కూడా బహుళ చవితిన పూజిస్తారు, దానినే సంకష్ట హర చతుర్ధి అంటారు. వక్రతుండ ---వంకర తున్దముకలవాడు -- వక్రములను తుండములు చేయువాడు అని అర్ధము,నరకుట నశిమ్పచేయువాడు. వక్రములు-వంకరలు-పని తిన్నగా,సూటిగా,సులువుగా, సాగకుండా చేయుట వంకరలు,వాటిని నశిమ్పచేయువాడు స్వామి. మన ఆలోచనలు వంకర పోతే పని కుంటుడుతుంది. మన బుద్ధి ని సక్రమముగా, తేజోవంతముగా నడిపేవాడు వక్రతున్డుడు.

**స్వామీజీ వారి భజనలోని --- సిద్ధి ధాత ----బుద్ధి దాత**

బుద్ధి తిన్నగా ఉన్నపుడు మాత్రమే ఫలితములు అనుకూలంగా ఉంటాయి, భగవంతుని నామాలన్నీ కూడా రూప తత్త్వ అర్ధములను చేపుతుంటాయి,తత్త్వమే లీలనే చూపిస్తుంది,లీలద్వారా తత్త్వం తెలుసుకోవాలి అని అర్ధం. **స్వామిజీ వారి భజన -- మమ్మేలు మా తండ్రి గణనాథ ........**

ఇందు ఎన్ని అర్ధాలు,ఎన్నెన్ని లోతులో --- పార్వతీ దేవీ గణపతిలో,ఆ పరబ్రహ్మ పార్వతీదేవి స్వరూపం, దాంపత్య భావన ప్రపంచానికి, జనని జనకుల భావన చూపడానికి పార్వతీ పరమేశ్వరులుగా, గణపతి గాను ఆ పరబ్రహ్మ అవతరించారు. ఆ పరబ్రహ్మ అనేక మార్లు అవతరించినట్లు స్కాందపురాణం చెపుతోంది.కాశి క్షేత్రములో ౫౬ ఏభైఆరు గణపతులున్నాయని చెబుతారు. ఏడు ఆవరణలలో ఒక్కో ఆవరణలో ఎనిమిది మంది చొప్పున ఏభైఆరు గణపతులు కాశి క్షేత్రములో ఉన్నాయి. ముప్పది రెండు గణపతి మంత్రాలు చెపుతారు, తంత్ర శాస్త్రములో ఇవికాక పన్నెండు గణపతి స్వరూపాలు చెప్పారు. లెక్క లేనంత గణపతులు కనపడుతున్నా ఒకే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pranava+Swarupam**

* * *